# కర్నూలు । నంద్యాల వార్త

30 డిసెంబర్ , 2023 | శనివారం | పేజీలు 4


## ఎన్నికల ఏర్పాట్ల నిర్వహణ పూర్తిచేసుకోండి



**నంద్యాల, డిసెంబరు 29, ప్రభాతవార్త ప్రతినిధిః** భారత ఎన్నికల సంఘం జారీచేసిన మార్గ దర్శకాల ప్రకారం వచ్చే సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నామని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనాకు వివరించారు.శుక్రవారం విజయవాడ ప్రధాన ఎన్నికల కార్యాలయం నుండిప్రత్యేక ఓటర్ల సవరణ కార్య క్రమం ద్వారా స్వీకరించిన ఫారంలు, అనోమలిస్ పెండింగ్‌ల, ముసా యిదా జాబితాపై ఓట్ల చేర్పులు, మార్పులు, తొలగింపులు పోలింగ్ అధికారుల నియామకం రాజకీయ పార్టీల ఫిర్యాదులు ఈరోల్‌పై రిపోర్టులు పిఎస్ఈలు డిఎస్ఈలు ఈవిఎంల భద్రత గదులు తదితర అంశాలపై రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో విడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈసందర ్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఒటర్ల జాబితా సవర ణకు సంబంధించి ఇప్పటి వరకు ఫారం-6, 7, 8 అన్ని ధరఖాస్తులు కలిపి మొత్తం 857 పెండింగ్‌లో ఉన్నాయని వీటన్నింటిని వెంటనే క్లియర్ చేస్తున్నామని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి తెలిపారు. జిల్లాలో 1621 పోలింగ్ స్టేషన్లలో మౌలిక వసతులపై పర్యవేక్షించి కొరత ఉన్నవాటిపై దృష్టిసారించి అన్ని ఏర్పాట్లుచేసుకోవాలని సంబంధిత తహాశీల్దార్ లను కలెక్టరు అదేశించారు. జిల్లాలో 6 నియోజకవర్గాల్లో డిస్పాచ్ కేంద్రాలు ఏర్పాటు చేసుకున్నామని జిల్లా కేంద్రంలో రిసెప్షన్ కేంద్రం ఏర్పాటుకు స్థలాన్ని అన్వేసిస్తున్నట్లు కలెక్టరు వివరించారు. జిల్లాలో 920 లోకేషన్లలో 15,070 వికలాంగత్వ ఓటర్ల ఉన్నారని వీల్ చైర్‌ల కొరత ఉన్నట్లు ఎన్నికల ప్రధాన అధికారికి వివరించారు. అంతకు ముందు విడియోకాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఒటరు జాబితాకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న అన్ని ధరఖాస్తులను త్వరిగతిన పరిష్కరించాల న్నారు. ఈకార్యక్రమంలో నంద్యాల, ఆత్మకూరు, డోన్ ఆర్డీఓలు శ్రీనివాసులు, ఎం దాసు, వెంకటరెడ్డి, ఎన్నికల విభాగపు అధికారులు పాల్గొన్నారు.

### రోజు రోజుకు పెరుగుతున్న.. కోవిడ్ జేఎన్-1

# పాజిటీవ్ కేసులు

**కర్నూలు అర్బన్, డిసెంబరు 29, ప్రభాతవార్తః** కర్నూలు సర్వజన వైద్యశాలలో నిన్న, మొన్న రెండు చొప్పున వచ్చిన కోవిడ్ జేఎన్-1 పాజిటీవ్ కేసులు అయితే శుక్రవారం మూడు పాజిటీవ్ కేసులు రావడంపై ఒక్కసారిగా అందోళన పడాల్సిన పరిస్థితి వచ్చింది. అసలు విషయానికి వస్తే హాస్పటల్‌కు వచ్చే ఓపీ పెషెంట్లకు మాత్రమే పాజిటివ్ వచ్చింది. హాస్పటల్ చెకప్ చేస్తే వారికి కోవిడ్ పాజిటివ్ కేసులు రావడంతో వారు ప్రజల్లో బయట తిరగడంతోటి కేసులు ఇంకా ఎక్కువ మందికి కోవిడ్ సోకిందోనని అందోళనకు గురవుతు న్నారు. దీని కారణంగా పెరిగే అవకాశాలు ఉన్నాయని అందోళన చెందుతు న్నారు. ప్రభుత్వాసుపత్రిలో పిడియాట్రిక్స్ మెడికల్ విభాగం ఎఫ్ఎంసి కోవిడ్ జెఎన్-1 మూడు విభాగాలలో ఎప్పటికప్పుడు పరీక్షలు చేస్తుండగా శుక్రవారం 53 మందికి పరీక్షలు నిర్వహించగా వారిలో మూడు కేసులు పాజిటివ్ వచ్చినట్లు డాక్టర్లు తెలిపారు. ఈటెస్టులు ఓపి విభాగంలో వచ్చిన పెషెంట్లకు మాత్రమే పాజిటివ్ వచ్చినట్లు తెలిపారు. కోవిడ్ జెఎన్-1 పాజిటివ్ కేసులు వచ్చిన వారికి హోం ఐసోలేషన్‌లో ఉండాల్సిందిగా తగు జాగ్రత్తలు తీసుకోమని పెషెంట్లకు చెప్పిట్లు తెలిపారు.

## విద్యాదీవెనతో ఉన్నత స్థితి - కలెక్టర్ సృజన

జగనన్న విద్యా దీవెన పథకం కింద జూలై 2023 నుండి సెప్టెంబరు 2023 త్రైమాసాలకు సంబంధించిన పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ మొత్తాన్ని జిల్లా వ్యాప్తంగా అర్హులైన 33,297 మంది విద్యార్థులకు చెందిన 30,479 మంది తల్లుల ఖాతాల్లో రూ.21.92 కోట్లను ర్త్రాష ప్రభుత్వం జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు.శుక్రవారం జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా జూలై 2023 నుండి సెప్టెంబరు 2023 త్రైమాసాలకు సంబంధించి పూర్తి స్థాయి ఫీజు రీయింబర్స్మెంట్ మొత్తాన్ని ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం నుంచి బటన్ నొక్కి విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

- 30,479 మంది తల్లుల ఖాతాల్లో రూ.21.92 కోట్లు జమ



**కర్నూలు, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** జగనన్న విద్యా దీవెన ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, కర్నూలు పార్లమెంటు సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్, పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్, కోడుమూరు శాసనసభ్యులు సుధాకర్, నగర మేయర్ బివై.రామయ్య, డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక,డిసిఎంఎస్ చైర్మన్ శిరోమణి మద్దయ్య తదితరులు వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యా ద్వారానే ఉన్నత స్థాయికి వెళ్తారని రాష్ట్ర ప్రభుత్వం జగనన్న విద్యా దీవెన పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా పేద విద్యార్థులు ఎటువంటి ఆర్థిక కష్టాలు ఉండకూడదనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వమే వారి ఫీజును పూర్తి స్థాయిలో ఫీ రీయింబర్స్మెంట్ ద్వారా చెల్లించడం వల్ల విద్యార్థులు వారికి నచ్చిన కోర్సుల్లో విద్యను అభ్యసించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా విద్యార్థుల కోసం జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా కానుక, అమ్మఒడి తదితర పథకాలతో విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. కర్నూలు జిల్లాలో జగనన్న విద్యా దీవెన క్రింద 33,297 మంది విద్యార్థులు, 30,479 మంది తల్లుల ఖాతాలలో రూ.21.92 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడం జరిగిందన్నారు. ఇందులో ఎస్సీ సంక్షేమం ద్వారా 10,237 మంది విద్యార్థులకు రూ.7.53కోట్లు, ఎస్టీ సంక్షేమం ద్వారా 607 మంది విద్యార్థులకు రూ.39.6లక్షలు, బీసీ సంక్షేమం ద్వారా 16,392 మంది విద్యార్థులకు రూ.9.87కోట్లు, ఈబిసి సంక్షేమం ద్వారా 1597 విద్యార్థులకు రూ.1.39 కోట్లు, కాపు సంక్షేమం ద్వారా 617 మంది విద్యార్థులు రూ.46.3 లక్షలు, మైనారిటీ సంక్షేమం ద్వారా 3,746 మంది ముస్లిం విద్యార్థులు రూ.2.18 కోట్లు, క్రిస్టియన్ సంక్షేమం ద్వారా 101 మంది విద్యార్థులకు రూ.7.59 లక్షలు లబ్ధి పొందారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారి వెంకటలక్ష్మి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రంగలక్ష్మి దేవి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శ్రీనివాస కుమార్, 25వ వార్డు కార్పొరేటర్ సత్యనారాయణమ్మ, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మరణంలోనూ.. తోడుగానే..!

: ఒకే రోజు భార్యాభర్తలు మృతి
: జూపాడుబంగ్లాలో విషాదం

'నాతి చరామి' అన్న పదానికి వారు అర్థమై నిలిచారు. మూడు మూళ్ల బంధంతో మొదలైన వారి ప్రయాణం..మరణశయ్య వరకూ కలిసే సాగింది. ఏడడుగులు నడిచి..ఆరు దశాబ్దాల పాటు కష్టసుఖాలను కలిసి పంచుకున్న ఆ జంట చివరి అడుగూ వరకు కలిసే వేశారు. అందరిని కన్నీటి సంద్రంలో ముంచి సుదూర తీరాలకు సాగిపోయారు.





**జూపాడుబంగ్లా, డిసెంబర్ 29, ప్రభాతవార్త** మండల కేంద్రమైన జూపాడు బంగ్లాలో చోటుచేసుకున్న ఈ విషాద సంఘటన వివరాలివీ.. జూపాడుబంగ్లాకు చెందిన పాల వెంకటేశ్వర్లు(65) చిన్నమ్మ(60) భార్య భర్తలు. వెంకటేశ్వర్లు పాల వ్యాపారం చేస్తూ భార్య పిల్లలను షోషిస్తున్నాడు. భార్య చిన్నమ్మ అనారోగ్యానికి గురికావడంతో ఆమెను చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాస్పత్రిలో చేర్పించారు. భార్య ఆస్పత్రిలో చేరిన నాటి నుంచి భర్త వెంకటేశ్వర్లు దగ్గర ఉండి ఆమెకు సేవలు చేస్తున్నాడు. శుక్రవారం ఉదయం చిన్నమ్మను స్ట్రెచ్చర్‌పై కూర్చోపెట్టుకుని వైద్యుల దగ్గరకు తీసుకెళ్లుతున్న సమయంలో వెంకటేశ్వర్లుకు గుండెపోటు రావడంతో స్ట్రెచ్చర్‌పై కుప్పకూలి పడి కన్నుమూసాడు. భర్త ఇక లేడన్న నిజాన్ని చిన్నమ్మ తట్టుకోలేకపోయారు. గంటల వ్యవధిలో ఆమె తుది శ్వాస విడిచారు. ఒకే రోజు భార్యభర్తలు ఇద్దరు గంటల వ్యవధిలో మ ృతి చెందడంతో స్థానికంగా విషాదం నెలకొంది. వీరి మరణ వార్త తెలుసుకున్న గ్రామస్థులు, బంధువులు,స్నేహితులు ఘనంగా నివాళులర్పించారు.

## క్రైమ్ రేట్ తగ్గింది - ఎస్పీ కృష్ణ కాంత్

: విజువల్ పోలీసింగ్‌తో సత్ఫలితాలు
: వినూత్నమైన మార్పులతో నేరాల నియంత్రణ
: సమర్థవంతమైన పోలీసుల పనితీరు
: గత సంవత్సరంతో పోల్చితే ఈ సంవత్సరం తగ్గిన క్రైమ్ రేట్





**కర్నూలు, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని, అందుకు పోలీసులు చేపట్టిన చర్యలు దోహదపడ్డాయని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ వివరించారు. సంవత్సరాంతం సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అందులో ఎస్పీ కృష్ణ కాంత్ మాట్లాడుతూ గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం నేరాల సంఖ్య తగ్గించగలిగామని పేర్కొన్నారు. క్రైమ్ రేట్ కంట్రోల్ కావడానికి పోలీస్ శాఖ చేసిన కృషి బాగా ఉందన్నారు. కిందిస్థాయి నుంచి పై స్థాయి అధికారుల వరకు అందరూ సమిష్టి కృషితో ప్రజా రక్షణ ధ్యేయంగా పనిచేయడంతో ఈ సత్ఫలితాలు సాధించగలి గామన్నారు. అన్నింటిని మించి కొన్ని వినూత్నమైన మార్పులు చేపట్టడంతో జిల్లాలో శాంతిభద్రతలు కంట్రోల్లోకి వచ్చాయన్నారు. విజువల్ పోలీసింగ్ అనే విధానం జిల్లాలో బాగా పనిచేస్తుందని ఎస్పీ వివరించారు. పోలీసులు ప్రజలకు ప్రత్యక్షంగా కనిపించడం అనేది ప్రజల్లో పోలీసుల పట్ల నమ్మకాన్ని పెంచిందన్నారు. పట్టణ ప్రాంతాల్లో సాయంత్రం పూట పోలీస్ అధికారులు తమ బృందాలతో పర్యటించడం, పల్లె ప్రాంతాల్లో పోలీసు అధికారులు పల్లెనిద్ర చేయడం లాంటి కార్యక్రమాలతో ప్రజల్లో మార్పు తీసుకువచ్చిందన్నారు. క్రైమ్ కంట్రోల్‌కు సంబంధించి కొందరు అధికారులు సిబ్బంది మెరుగైన ప్రతిభ కనబరిచారని వారిని అభినందిస్తున్నా మన్నారు. ఇదే ఉత్సాహంతో 2024వ సంవత్సరంలో శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడతామన్నారు. ముఖ్యంగా రానున్న ఎన్నికల నేపథ్యంలో మరింత పకడ్బందీ చర్యలతో ప్రజలకు రక్షణ కల్పిస్తామని ఎస్పీ కృష్ణ కాంత్ వివరించారు. విజిబుల్ పోలీసింగ్, అసాంఘిక శక్తుల పైన నిఘా, అవగాహన కార్యక్రమాలను చేపట్టడం, మహిళా పోలీసు సేవల సమర్థవంత నిర్వహణ, పీడి యాక్ట్ ప్రయోగం, నాటు సారా పై ఉక్కుపాదం మోపడం, కన్విక్షన్స్ పైన ఫోకస్ చేయడం, గంజాయి కట్టడి వల్ల నేరాలు తగ్గుముఖం పట్టాయని జిల్లా ఎస్పి తెలియజేసారు. 2022 లో నమోదైన కేసులు 6985 నమోదు కాగా, 2023లో 5829కేసులు నమోదైనట్లు తెలియ జేశారు.

జిల్లాలో నేరాలకు సంబంధించిన పోలీస్ శాఖ అందించిన గణాంకాలు ఈ విధంగా ఉన్నాయి.

**హత్యలు, హత్యాయత్నం, కోట్లట కేసులు :** 2022 లో 39 హత్య కేసులు,2023 లో 33 హత్య కేసులునమోదు

2లో

## సరిహద్దు రాళ్లు.. పాతడం పూర్తి చేయండి

– జేసీ ఎన్.మౌర్య



**కర్నూలు, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సరిహద్దు రాళ్ల పాతడంను జనవరి 10వ తేదీ నాటికి పూర్తిచేయాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాల్ నుండి వివిధ ప్రభుత్వ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల, డివిజన్ స్థాయి అధికారులతో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సమీక్ష సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ..

2లో

### శ్రీశైలంలో టిడిపి శ్రేణులు..

# అద్భుతంగా పనిచేస్తున్నారు..!

: మంగళగిరి సమీక్షా సమావేశంలో నారా లోకేష్ వ్యాఖ్య
: శ్రీశైలం తెలుగుదేశం పార్టీని ఆదర్శంగా తీసుకొని పని చెయ్యండి

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమ నిర్వహణలో శ్రీశైలం నియోజకవర్గ టిడిపి శ్రేణులు అద్భుతంగా పని చేస్తున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. బుధవారం మంగళగిరి లో జరిగిన అసెంబ్లీ నియోజకవర్గ సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఆయన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహణపై సమీక్షా చేపట్టారు. కొండలు, గుట్టలు ఉన్నా, ఫోన్ సిగ్నల్ సరిగా ఉండని శ్రీశైలం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి సారథ్యంలో అద్భుతంగా పని చేస్తున్నారని, అన్ని వసతులు ఉన్నా మీరు ఇంకెంత బాగా పని చెయ్యాలో అర్థం చేసుకోవాలని సూచించారు.



**ఆత్మకూరు, డిసెంబర్ 29 ప్రభాత వార్త:** అనేక చెంచు, గిరిజన గూడెం లు ఉన్నా.. అడవి ప్రాంతాల్లో నెట్వర్క్ లేకపోయిన మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికీ తీసుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. వాటిని టెలిగ్రాం బాట్ నందు ఆన్లైన్ చేసి ఆదర్శంగా నిలిచారని అభినందించారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యాఖ్యల పట్ల శ్రీశైలం టిడిపి బూత్ కన్వీనర్లు, యూనిట్, క్లస్టర్ ఇంచార్జీ లు, మరియు నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి గారి ప్రోత్సాహం, సహకారం తోనే భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం లో రాష్ట్రంలో టాప్ 15 లో ఉందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి కుటుంబానికి రాబోయే టిడిపి ప్రభుత్వం లో ప్రజలకు అందజేసే పథకాలను విస్తృతంగా తీసుకెళ్ళి శ్రీశైలం నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీని ఘన విజయం సాధించేలా పని చేస్తామని వారు తెలిపారు.

## మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతోనే మహిళా మృతి : టీజీ భరత్

**కర్నూలు న్యూ సిటీ, డిసెంబరు 29, ప్రభాతవార్తః** కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతోనే నిండు ప్రాణం బలైందని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ టీజీ భరత్ అన్నారు. శుక్రవారం నగరంలోని 16వ వార్డు బుధవారపేటలో బహిర్భూకి వెళ్లి లక్ష్మి (30) అనే మహిళ మృతి చెందారు. సంఘటన స్థలానికి టీజీ భరత్ వెళ్లి పరిశీలించి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాటా ్లడుతూ మరుగుదొడ్డి ప్రాంగణంలో ఉన్న సెప్టిక్ ట్యాంకు మూసివేయకపోవడం వల్లే ఈప్రమాదం జరిగిందన్నారు. మహిళా మృతికి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు. కుటుంబ సభ్యులకు తక్షణమే రూ.20 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. లేనిపక్షంలో విషయాన్ని జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. గతంలో ఇక్కడే బాలుడు చనిపోయాడని అయిన అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడంతో మరోకరి ప్రాణాలు పోయాయన్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కోవాలని ఆయన సూచించారు. నగరంలోని పబ్లిక్ టాయిలెట్ల వద్ద పరిశుభ్రతతో పాటు సరైన సదుపాయాలు తప్పక కల్పించాలని భరత్ కోరారు. ఈకార్యక్రమంలో నగర అధ్యక్షులు నాగరాజుయాదవ్, కార్పొరేటర్ విజయకుమారి, మాజీ కార్పొరేటర్లు రామాంజనేయులు, పామన్న తదితరులు పాల్గొన్నారు.



## కానాల కార్యకర్తలతో భూమా బేటీ

**నంద్యాల, డిశంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి** మాజీ యంయల్ఎ భూమా బ్రహ్మనందరెడ్డి తన కార్యకర్తలతో విరివిరిగా బేటీ అవుతున్నారు. మొన్నటి వరకు నంద్యాల ఇంచార్ ్జగా కొనసాగిన భూమాను పార్టీ అదిష్టానము అయనను తప్పించి ఫరూక్ బాద్యతలు అప్పిగించిన విషయము విదితమే అయితే తాను నాల్గు సంవత ్సరాలు కార్యకర్తలకు అండగా ఉండి పార్టీ బలోపేతము చేశారు ఎందుకు తనను తప్పించారు భవిషత్తులో అనుసరించాల్సిన తీరుపై అయన వరుసగా కార్యకర్తలతో బేటీ అవుతున్నారు.అందులో బాగంగా శుక్రవారము మండల పరదిలోని కానాల గ్రామమాజీ సర్పంచు నరేంద్రకుమారురెడ్డి, టిడిపి మండల కన్వినరు గురునాదరెడ్డి, మాజీ మార్కెట్ యాడు చైర్మన్ నాగేశ్వరరెడ్డి కృష్ణమోహన్‌రెడ్డి సర్వేశరెడ్డిశంఖరరెడ్డి సాంబశివారెడ్డి జయన్న కరీం, లింవగంచిలకబాబు, వు:ఏని, మాభాష, అజీం, యాసిన్ అబ్జాల్ రవి, సందీప్ బాలయ్య,బాలరాజు, రాజశేఖరు తదితరుల పిలుపు మేరకు కానాల గ్రామంల బేటీ నిర్వహించారు.



## 234 గ్రామాల్లో సమగ్ర రీ సర్వే పనులు

– జాయింట్ కలెక్టరు టీ రాహుల్‌కుమార్‌రెడ్డి

**నంద్యాల, డిసెంబరు 29, ప్రభాతవార్త ప్రతినిధిః** జిల్లాలో జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం కింద 234 గ్రామాల్లో సమగ్ర రీ సర్వే జరిపి భూ హక్కు పత్రాలను సంబంధిత రైతులకు అందజేశామని జాయింట్ కలెక్టరు టి రాహుల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా మొదటి విడతలో 11 గ్రామాల్లోని 15,670 ఎకరాల విస్తీర్ణంలో సమగ్ర రీసర్వే గ్రౌండ్ ట్రూథింగ్ పనులు నిర్వహించి 19155 సరిహద్దురాళ్ళను పాతామనా న్నరు. ఇందు కోసం 88 మంది విలేజ్ సర్వేయర్లను 25 రోవర్స్‌లను వినియోగించామన్నారు. అలాగే రెండవ విడతలో 73 గ్రామాల్లో 1,53,998 ఎకరాల విస్తర్ణంలో సమగ్ర రీసర్వే గ్రౌండ్ ట్రూథింగ్ పనులు నిర్వహించి 87,855 సరిహద్దురాళ్ళను నిర్మించామన్నారు. ఇందుకోసం 250 మంది విలేజ్ సర్వేయర్లను 77 రోవర్స్‌లను వినియోగించడం జరిగిందన్నారు. 3వ విడతలో 150 గ్రామాల్లోని 5,54,001 ఎకరాల విస్తీర్ణంలో సమగ్ర రీసర్వే గ్రౌండ్ ట్రూథింగ్ పనులు నిర్వహించి ఇప్పటి వరకు 13,794 సరిహద్దు రాళ్ళను పాతామన్నారు. స్టోన్ పా ్లంటేషన్ ప్రక్రియ వేగవంతంగా జరుగుతోందన్నారు. భూ యజమానులు భూ కొలతల అసమతుల్యతపై అభ్యంతరాలను ఏడాదిలోపు ధరఖాస్తు చేసుకోవచ్చని జేసి తెలిపారు.

## కాళికామతాతో..చెలగాటం..!

- కిరీటం, పాదికలపై పిర్యాదు
- విచారణ చేపట్టిన డిప్యుటి కమీషనరు,
- హాజరు కాని పిర్యాదుదారుడు
- నివేదిక అమరావతికి పంపుతామన్న డిప్యుటికమీషనరు
- మాసొంత ఖర్చులతో చేసిన అభరణాలు

: ఒప్పుకున్న డిసి

• వివరాలు 2లో

**నంద్యాల,డిశంబరు 29ప్రభాతవార్తప్రతినిది** నంద్యాల పట్టణంలోని గాందీ సెంటరు వద్ద ఉన్న కాళికామాత దేవాలయంలో కిరీటి, పాదుకలపై వివాదము ముదిరి పాకాన పడటముతో డిప్యుటి కమీషనరు విచరాణ చేయగా అర్వేటి శ్రీనివాసులు(వాసు) సొంత ఖరు ్చతో చేయించుకున్నవని తేలడంతో డిసి నివ్వెర పోయిన సంఘటన గురువారం నంద్యాల గాందీ సెంటరులో ఉన ్న,కాళికామాత దేవాల యం చోటు చేసుకుంది.పూర్తి వివరాలోకి వెళ్లితే నంద్యాల పట్టణంలో వెలసిన కాళికామాత దేవాలయంఠ ఉన్న అమ్మవారి కిరీటము, పాదుకలు దొంగిటించబడ్డాయని నాగేశ్వరరావు అనే వ్యక్తి డిసి పిర్యాదు చేయడము జరిగింది. దీనితో గురువారం డిప్యుటి కమీషనరు గురు ప్రసాదు నంద్యాల కాళికామాత దేవాలయము నకు రావడము జరిగింది.దీనిదో అక్కడ పోలీసు బందో బస్తును కూడా ఏర్పాటు చేయడము జరిగింది.అయితే అర్వేటి మాద పిర్యాదు రావడముతో కాళికామాతా సేవా ట్రస్టు సభ్యులు



అర్వేటి వర్గానికి చెందిన అర్యవేశ్యులు మొత్ ్తం దేవాలయంకు రావడము జరిగింది. ఈసందర్భముగా డిసి గురుప్రసాదు వద్ద అర్వేటి వాసుతో పాటు మున్సుపల్ వైస్ గంగశెటి శ్రీదరు డిసితో మాట్లాడారు విషయము తేల్చాలని పట్టు పట్టారు. ఒకానోక సమయంలో అవసరము అయితే మా శాసన సభ్యుతో మాట్లాడండి అంటు శ్రీదరు అన్నారు. అందుకు డిసి స్పందించలేదు. మేము గత కొన్ని సంవత్స రాలనుండి కాళికామాత మాతా సంబందించిన ఉత్సవాలు జరిగినప్పుడు మాత్రమే కిరీటము, పాదకులు ఇక్కడకు తెచ్చి, అలంకరించి ఉత్సవాలు ముగిసినపిదప వాటిని మా..

## సామాజిక సాధికార బస్సుయాత్రను విజయవంతం చేద్దాం

– ఎమెల్యే శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డి

**నంద్యాల క్రైం, డిసెంబరు 29, ప్రభాతవార్తః** వైయస్ఆర్ ప్రభుత్వం అట్టహసంగా ప్రారంభించిన సామాజిక సాధికార బస్సుయాత్ర రాష్ట్రమంతా వైభవంగా ప్రయాణిస్తు ఈనెల డిసెంబరు 30 శనివారం నంద్యాలకు చేరనుందని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పిలుపునిచా ్చరు. నంద్యాల గాంధీచౌక్ నందు సాయంత్రం 3 గంటలకు ప్రారంభం కానున్న ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డిప్యూటి సిఎం అంజాద్‌బాషా, నారాయణసా ్వమి, మాజీ మంత్రి అనిల్‌కుమార్‌యాదవ్, అసిఫ్‌ఖాన్ హాజరవుతారని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు ఎస్సీ, ఎస్టీ బిసి మైనార్టీలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కాళికామతాతో చెలగాటం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఇంటికి తీసుకువెల్లుతున్నామని చెప్పారు. నేట్కిఇ వాటిని దేవాలయంకు అప్పగించ లేదని చెప్పారు. ఈవిషయంపై అదారాలు ఉన్నాయని చూపించారు. అభరణాలు మాకుంటుంబము వంశపార ్యపరంగా మాతకు అలకరించి తిరిగి తీసుకుని వెల్లుతున్నామని చెప్పారు. అయితే మాకుగిట్టని వ్యక్తి నాగేశ్వరరావు పిర్యాదు చేశారని చెప్పారు.,అ వ్యక్తి పిర్యాదు చేసిన వ్యక్తి ఇక్కడకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. దీనితో ఏమీ సమాదానము చెప్పలేక పోయారు. దీనితో మీరు చెప్పదలచిన దానిని చెప్పారు. మీరు చెప్పిన విషయాలను కాగితాలపై వ్రాసి ఇవ్వండి వాటిని దేవాదాయ కమీషనరుకు పంపుతామని చెప్పారు. అయన అదేశిస్తే మేము పాటిస్తాము. మీరు అమ్మవారికి అలకరించి తిరిగి తీసుకుని వెల్లవచ్చని కమీషనరు చెప్పితే వాటిని అలంకరించండి అని చెప్పారు. అనంతరము అక్కడ ఉన్న ఈఓతో పాటు పూజారులను విచారణ చేపట్టిన డిప్యుటి కమీషనరు గురుప్రసాదు నివేదిక పంపుతామని చెప్పివెళ్లారు. ఈసందర్భము ప్రభాతవార్త ప్రతినిధి అడిగిన ఒక ప్రశ్నకు డిసి సమాదానము మీరు పిర్యాదుదాడు పిలువ లేదు, కదా ఎక్కడ మాట్లాడుతారని ప్రశ్నించగా ఏమిమాటా ్లడేది లేదు. అయన మళ్లి మాకు అర్జిపెట్టుకుంటే మాట్లాడుతామని లేకుండా ఈ కేసుక్లోజ్ చేస్తామని తెల్చి చెప్పారు. దీనితో అమ్మవారి అభరణాల పిర్యాదు వ్యవహారము ముగిసినట్లు అయింది.

# క్రైమ్ రేట్ తగ్గింది - ఎస్పీ

**(మొదటి పేజీ తరువాయి ) :** కాగా 2022 లో 86 హత్యయత్నం కేసులు, 2023లో 45 హత్యాయత్నం కేసులు నమోదు కాగా అదే విధంగా 2022 లో 28 దిమ్మి కేసులు, 2023 లో 12 దొమ్మీ కేసులు నమోదు అయినాయి. గత సంవత్స రంతో పోల్చుకుంటే తగ్గుముఖంపట్టాయి. దోపిడీలు:- 2022లో 5 కేసులు, 2023లో ఎలాంటి కేసులు నమోదు కాలేదు. గత సంవత్స రంతో పోల్చుకుంటే పూర్తిగా తగ్గుముఖంపట్టాయి. బందిపోటు :- 2022లో 14 కేసులు, 2023లో 2 కేసులు నమోదు అయినవి. గత సంవత్స రంతో పోల్చుకుంటే పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. రాత్రి దొంగతనాలు:- 2022లో 130 కేసులునమోదు కాగా, 2023లో 112 కేసులు నమోదు అయినాయి. గత సంవత్స రనీ తో పోల్చుకుంటే14% తగ్గుముఖంపట్టాయి. రోడ్డు ప్రమాదాలు:2022 లో 601 రోడ్డు ప్రమాదాలు, 2023 లో 456 ప్రమాదాలు జరిగాయి. మహిళలపై తీవ్ర నేరాలు: విజబుల్ పోలీసింగ్, దిశ కార్యక్రమాల పటిష్ట అమలు, నేర ప్రభావిత ప్రదేశాల జియో మ్యాపింగ్, మహిళా పోలీసుల పర్యవేక్షణ తదితర చర్యల ద్వారా మహిళాపై జరిగే తీవ్ర నేరాలు తగ్గుముఖం పట్టగా, కుటుంబ హింస కు సంభందించిన నేరాలను సైతం నియంత్రించడం జరిగింది. 2022 లో 6 వరకట్న మరణాల కేసులు, 2023లో 1 వరకట్న మరణాల కేసు నమోదుఅయినది. గత సంవత్స రనీ తో పోల్చుకుంటే 83% తగ్గుముఖం పట్టాయి. 2022 లో 28 అత్యాచార కేసులు, 2023లో 28కేసులు నమోదుఅయి స్థిరంగా వున్నవి. సైబర్ నేరాలు :- 2022లో 56 కేసులు, 2023లో 39 కేసులు నమోదుఅయినాయి. గత సంవత్స రనీ తో పోల్చుకుంటే30 % తగ్గుముఖం. లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం: జిల్లా వ్యాప్తంగా ఈ సంవత్సరం 2023 లో నాలుగు విడతలు గా జరిగిన లోక్ అదాలత్ లో పోలీస్ శాఖకు సంభందించి మొత్తం 3935 కేసులను పరిష్కరించడం జరిగింది. మొబైల్ రికవరీ మేళా...బాధితులు పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ను రికవరీ చేసి మొబైల్ రికవరీ మేళాలో అందజేశారు. బాధితులలో ఇతర రాష్ట్రాలు, జిల్లాల వారు కూడా ఉన్నారు. ఇప్పటి వరకు మొత్తం 6719 మొబైల్స్ రికవరీ చేశాం. అదే విదంగా మట్కా, క్రికెట్ బెట్టింగ్, గాంబ్లింగ్ లలో 592 కేసులలో 1833 మందిని అరెస్ట్ చేయడం జరిగినది మరియు రూ.1,51,97,000 సీజ్ చేయడమైనది.

# అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి



**ఆదోనిలీగల్, డిసెంబర్29, ప్రభాతవార్త;** గత 18 రోజుల నుంచి అంగన్‌వాడీ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని అంగన్‌వాడీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ, ప్రాజెక్టు యూనియన్ నాయకురాలు వరలక్ష్మి, సరోజ, జానకి, సీఐటీయూ పట్టణాధ్యక్షులు తిప్పన్న, గోపాల్, లక్ష్మన్న, మండల అధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు, వీరారెడ్డి, ఏఐటీయూసీ పట్టణ నాయకులు వీరేష్, విజయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శుక్రవారానికి 18వ రోజుకు చేరుకుంది. అనంతరం వారు మాట్లాడుతూ నిత్యవసర ధరలు ఆకాశనికి పెరిగిన సందర్భంలో అంగన్‌వాడీలకు కనీస వేతనాలు చెల్లించాలని, అలాగే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు రూ.5 లక్షలు గ్రాట్యుటీని అమలు చేయాలని, అంగన్‌వాడీలు సర్వీసులో ఉండి చనిపోయే కారుణ్య నియామకాల ప్రకారం వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలను మానసిక ఒత్తిడికి గురి చేసే అనేక రకాలైన యాప్‌లను తగ్గించాలని, సర్వీసులో ఉండి అంగన్‌వాడీలు చనిపోతే కనీసం మట్టి ఖర్చులకు కూడా ఇవ్వడంలేదని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా అంగన్‌వాడీలకు అమలు చేయడంలేదన్నారు. అలాగే దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దెలు, డీఏ బిల్లులు ఇతర బకాయిలను తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వఆడీ నాయకురాళ్లు రేణుక, పద్మ, మీనాకుమారి, సోమక్క, సరోజ, గీత, వీరమ్మ, రిజ్వానా, శారద, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో క్రీడా పోటీల్లో రాణించాలి



**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 29, ప్రభాతవార్తః** క్రీడాకారులు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని అంకితభావంతో క్రీడాపోటీల్లో రాణించాలని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, 26వ వార్డు కార్పొరేటర్ లక్ష్మీకాంతరెడ్డిలు అన్నారు. జిల్లా షూటింగ్ బాల్ సంఘం అధ్వర్యంలో శుక్రవారం అవుట్‌డోర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు వారు వీడ్కోలు పలికారు. ఈసందర ్భంగా డిఎస్డివో మాట్లాడుతూ క్రీడాకారులు తమకు నచ్చిన క్రీడలో ప్రతిరోజు కొంత సమయం కేటాయిస్తే ఉత్తమ క్రీడాకారులుగా రాణిస్తారన్నారు. అనంతరం రాష్ట్ర యోగ సంఘం చైర్మన్, కార్పొరేటర్ లక్ష్మీకాంతరెడ్డిలు మాట్లాడుతూ ఈనెల 30 నుండి 31 వరకు ప్రకాశం జిల్లా ఒంగోలులో జరగబోయే 42వ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు పాల్గొని పతకాలే లక్ష్యంగా రాణించాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా షూటింగ్ బాల్ సంఘం కార్యదర్శి ఈశ్వర్‌నాయుడు, కోశాధికారి నాగరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు భరత్, మనోహార్ దీప్తి, మాధవిదేవి, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# విద్యుత్ తీగలుతగిలి పశుగ్రాసం దగ్ధం - రూ.20000లు నష్టం



**పగిద్యాల, డిశంబరు 29,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిద్యాలలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సమీపంలో ట్రాక్టర్‌పై పశుగ్రాసం తరలిస్తుండగా కల్లవద్ద విద్యుత్ తీగలకు పశుగ్రాసం తగటడంతో నిప్పురవ్వలు చెలరేగడంతో ప్రశుగ్రాసం శుక్రవారం మధ్యాహ్నం దగ్ధమైంది. ఈ సంఘటనలో రూ. 20000వేలు నష్టవాటిల్లినట్లు తెలిపారు. సుధాకర్‌డౌడు ఎద్దులకు పశుగ్రాసంకోసం కల్లానికి తరలిస్తుండగా విదుత్యతీగలకు తగిలి అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. మంటలు చెలరేగడంతో అప్రమత్తమైన డ్రైవర్ చాకచక్యంతో పశుగ్రాసాన్ని అన్‌లోడ్ చేశారు. సమీపంలో ఉన్నవారితోపాటు పశుగ్రాసం తరలించేందుకు వచ్చిన కూలీలు నీల్లు చల్లి మంటలను ఆర్పివేశారు. సమాచారం తెలియడంతో హెడెకానిస్టేబుల్ వేణుగోపాల్, సిబ్బంది, సర్పంచ్ పెరుమాల శేషన్న తదితరులు పాల్గొన్నారు. ఏలాంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు.

# ఆదోనిలో ముమ్మరంగా లీగల్ మెట్రాలజీ అధికారుల తనిఖీలు



**ఆదోనిలీగల్, డిసెంబర్29, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలో లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ శ్రీరాములు, లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ వరప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం జాయింట్ రైడ్ నిర్వహించారు. ఈ రైడ్‌లో భాగంగా కిరాణాషాపులు, రైస్ మిల్లులు, బస్టాండ్‌లోని కూల డ్రింక్ షాపులు, బేకరీలు, రైతు బజారులోని కూరగాయల దుకాణాలను తనిఖీ చేశారు. తనిఖీలో లోపాలను గుర్తించి ఆరు కేసులను నమోదు చేసినట్లు చెప్పారు. రూ.59 వేలు జరిమానా విధించినట్లు చెప్పారు. వ్యాపారస్థులు వ్యాపార లావాదేవీలను చట్ట ప్రకారం నిర్వహించాలన్నారు. తూనికలు, కొలతల్లో మోసాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది ; టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య



**కౌతాళంరూరల్, డిసెంబర్29, ప్రభాతవార్త;** టీడీపీ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటుందని టీడీపీ మంత్రాలయం సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం అనాఒగ్యంతో బాధపడుతున్న బ్లడ్ బసవరాజును చూడి ఉలిగయ్య పరామర్శించారు. ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. పరామర్శించిన వారిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# లంచాలు తీసుకొని ఎంఈఓపై చర్యలు తీసుకోవడంలేదు

:-ఆర్‌యుఎస్ఎఫ్ నాయకులు రఘునాథ్



**మంత్రాలయం, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** మంత్రాలయం ఎంఈఓ మొయినుద్దీన్ అవినీతి ఆరోపణల విషయంలో డిఈఓ రంగారెడ్డి ఎంఈఓ వద్దనుండిరూ.లక్షల లంచాలు తీసుకొని ఎంఈఓపై చర్యలు తీసుకోవడం లేదని ఆర్‌యుఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ స్పష్టం చేశారు. శుక్రవారం మంత్రాలయంలో ఎంఈఓను విధుల నుండి సస్పెండ్ చేయాలని కోరుతూ జాతీయ రహదారి 167పై ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎంఈఓను సస్పెండ్ చేయాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా జిల్లా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఎంఈఓపై విచారణ కమిటీ వేసినా ఇంతవరకు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఎంఈఓను సస్పెండ్ చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు ప్రహ్లాద, రామకృష్ణ, రాజు, చిన్న, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ఇబ్బంది పెట్టడమే జగన్ లక్ష్యం

:-టిడిపి నేత రమాకాంత్‌రెడ్డి



**పెద్దకడబూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహిళలను ఇబ్బంది పెడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి శునకానందం పొ ందుతున్నారని 20 రోజులుగా అంగన్‌వాడి మహిళలు రోడ్డుపైకి వచ్చి దీక్షలు చేస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని టిడిపి నేత నరవ రమాకాంత్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం అంగన్‌వాడి దీక్షలకు మద్దతు తెలుపుతూ అంగన్‌వాడి జలదీక్షలో పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ తల్లిని, చెల్లిని పట్టించుకోవడం లేదని రాష్ట్రంలోని మహిళలను ఎలా పట్టించుకుంటారని ఎద్దేవా చేశారు. మహిళలంతా ఏకమై వైసిపి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో బుద్ది చెప్పాలన్నారు. అంగన్‌వాడిల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని లేకపోతే టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయంచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తిక్కన్న, నరసన్న అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం

**కౌతాళంరూరల్, డిసెంబర్29, ప్రభాతవార్త;** గత 18 రోజుల నుంచి అంగన్‌వాడీ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చిన్నమారయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శుక్రవారానికి 18వ రోజుకు చేరుకుంది. కేవీపీఎస్ నాయకులు అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు మద్దతు తెలిపారు. ముందుగా కేవీపీఎస్ ఆధ్వర్యంలో సీఐటీయూ కార్యాలయం నుంచి




ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యవసర ధరలు ఆకాశనికి పెరిగిన సందర్భంలో అంగన్‌వాడీలకు కనీస వేతనాలు చెల్లించాలని, అలాగే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు రూ.5 లక్షలు గ్రాట్యుటీని అమలు చేయాలని, అంగన్‌వాడీలు సర్వీసులో ఉండి చనిపోయే కారుణ్య నియామకాల ప్రకారం వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలను మానసిక ఒత్తిడికి గురి చేసే అనేక రకాలైన యాప్‌లను తగ్గించాలని, సర్వీసులో ఉండి అంగన్‌వాడీలు చనిపోతే కనీసం మట్టి ఖర్చులకు కూడా ఇవ్వడంలేదని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా అంగన్‌వాడీలకు అమలు చేయడంలేదన్నారు. అలాగే దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దెలు, డీఏ బిల్లులు ఇతర బకాయిలను తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.మల్లయ్య, కేవీపీఎస్ నాయకులు బసవరాజు, జయరామ్, అయ్యప్ప, తాయప్ప, ప్రకాష్, ఆదామ్, అంగన్‌వాడీ నాయకురాళ్లు పాల్గొన్నారు.

# సిఎం సార్ మా సమస్యలు పరిష్కరించండి

**బండిఆత్మకూరు, డిసెంబరు 29, ప్రభాతవార్తః** సిఎం సార్ మా సమస్యలు పరిష్కరించండి అంటూ అంగ్‌వాడీ కార్యకర్తలు పోస్టుకార్డుల ద్వారా నిరసన తెలిపారు. అంగన్‌వాడీ వర్కర్లు అండ్ హెల్పర్లు సిఐటియు మండల నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకుల అధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర ్భంగా సంఘం నాయకురాలు వెంకటరమణమ్మ, రాములమ్మ వసంత, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డేవిడ్, రత్నమయ్యలు మాట్లాడుతూ నా ్యయమైన అంగన్‌వాడీల డిమాండు ్ల ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్లు అమోదించని పక్షంలో ప్రభుత్వానికి తగిన బుద్ధిచెబుతామని హెచ్చరించారు. ప్రభుత్వం అంగన్‌వాడీలను చర్చలకు పిలిచి ఘోరంగా అవమానించందని అంతేకాకుండా సాక్షి పత్రికలో తప్పుడు ప్రకటనలు ఇచ్చి ప్రభుత ్వం ప్రజలను తప్పుదారి పట్టించిందన్నారు. చాలిచాలని జీతాలతోల వారు వెట్టిచాకీరి చేస్తున్నారన్నారు. అంగన్‌వాడీలకు తెలంగాణ కంటే ఎక్కవ జీతాలు ఇస్తామని ముఖ్యమంత్రి మాట తప్పారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రామచంద్రుడు, చంద్రబాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు పూల వెంకటసుబ్బన్న, సిఐటియు నాయకులు శేఖర్, రాజు, అంగన్‌వాడీ కార్యకర్తలు అనందమ్మ, ఆరుణకుమారి, బాలమ్మ, రేష్మా, రుక్సాన, ముబినా, హరిత తదితరులు పాల్గొన్నారు.

# సరిహద్దు రాళ్లు.. పాతడం పూర్తి చేయండి

**(మొదటి పేజీ తరువాయి ) :** రీ సర్వే కు సంబంధించి మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా చర్యలు చేపట్టాలని, పెండింగ్ లో ఉన్న స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను జనవరి 10 నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, సి.బెలగల్ మండలంలో జాయింట్ ఎల్పిఎమ్స్ ఎక్కువగా ఉన్నాయని వాటిని త్వరగా పూర్తిచేయాలని సి బెలగల్ తహశీల్దార్ ఆదేశించారు. రీ సర్వే నిర్వహించే సమయంలో విలేజ్ సర్వేయర్లు తప్పులు లేకుండా రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. 22ఏ కు సంబంధించి సేకరించి తహశీల్దార్ లాగిన్ లో నుండి వెరిఫికేషన్ కోసం జెసి లాగిన్ కు పంపించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలు బి యాండ్ ఎస్ఎల్ఎ కు వెళ్లకుండా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. మండల స్థాయి స్పందనలో వచ్చిన అర్జీలను అర్జీదారుల సమక్షంలోనే పిలిపించుకొని వారు సంతృప్తి చెందేలా ఎండార్స్మెంట్ ఇవ్వాల్సి ఉంటుంది అన్నారు. జిల్లాలో ఎండియు వాహనల ద్వారా రేషన్ పంపిణీ కార్యక్రమం వేగవంతం చేయాలని, ఎండియు వాహనము యొక్క డిస్ట్రిబ్యూషన్ పాయింట్ల ను వాలంటీర్లు యాప్ లో డౌన్లోడ్ చేసి రికార్డ్ చేయాలన్నారు. రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి యొక్క దరఖాస్తులు బి యాండ్ ఎస్ఎల్ఎ కు వెళ్లకుండా చూడాలని డీఎస్ఓను ఆదేశించారు. ఈ సమావేశంలో లో డిఆర్ఓ మధుసూధన్ రావు, కె.ఆర్.సి.సి డిప్యూటీ కలెక్టర్ నాగ ప్రసన్న లక్ష్మి, ల్యాండ్ సర్వే ఏడి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తు తెదేపాతోనే



**హొళగుంద, డిసెంబరు 29, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర భవిష్యత్తు సాధ్యమవుతుందని రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహణ కార్యదర్శి ఎండి ఆదాం అన్నారు. మాజీ ఎమ్మెల్యే, తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రమైన హొళగుందలో బూత్ నంబర్ 39 ఈబిసి కాలనీలో బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. తెదేపా అధికారంలోకి వచ్చాక ప్రజలకు అందించే పథకాల గురించి తెలియజేసి కరపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపాతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని కావున 2024ఎన్నికల్లో నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని, కోట్ల సుజాతమ్మను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి నాయకులు హనుమంతు, బూత్ ఇంచార్జ్ బషీర్, సిబిఎన్ ఆర్మీ మోహిన్, నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే సర్వ మతాల సమ్మేళనం మన భారతదేశం

**క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేసిన సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ.**



**కర్నూలు డిసెంబర్ 29 ప్రభాతవార్త :** ప్రపంచంలోనే భిన్న మతాలు, భిన్న సంస్కృతులకు ఏకైక నిలయం మన భారతదేశం అని సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. కర్నూల్ నగరంలోని బుధవారం పేటలో ఉన్న చర్చిలో క్రిస్మస్, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పేద మహిళలకు సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పావని, ఉషారాణి ,మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ మాట్లాడుతూ క్రిస్మస్, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని క్రైస్తవ పేద మహిళలకు చీరలు పంపిణీ చేయడం తనకు ఆనందాన్ని కలిగిస్తుంది అని చెప్పారు. ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా భిన్న మతాలు, భిన్న సంస్కృతులు మన దేశంలో ఉన్నాయని, మనదేశంలో హిందువులు, క్రైస్తవులు, ముస్లింలు, బౌద్ధులు, జైనులు ఇలా అన్ని మతాలవారు కలగలిపి జీవనం సాగించడం అందరికీ ఆదర్శప్రాయం అని చెప్పారు. ఎవరు ఏ మతంలో ఉన్నప్పటికీ ఇతరుల మతాన్ని గౌరవించడం నేర్చుకోవాలనీ చెప్పారు. ప్రపంచంలోని చాలా దేశాల్లో మతపిచ్చితో మతకల్లోలాలు చెలరేగి మారణకాండ జరుగుతుందని ఇది ఎంత మాత్రం సహించరాని విషయమని చెప్పారు. ఎవరు ఏ మతంలో ఉన్నా ఇతరుల మతాన్ని గౌరవించాలన్న విషయాన్ని విస్మరించరాదు అన్నారు. క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పండుగ తో పాటు నూతన సంవత్సరం వరకు పండగ వాతావరణం లో జీవిస్తారని అందుకే వారికి చీరలు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రచించే సమయంలో మన దేశాన్ని సెక్యులర్ దేశంగా ప్రకటించారని , దీనికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఆయన తెలిపారు. మానవత్వం, దయాగుణం కలిగి ఉండాలన్న ఏసుక్రీస్తు బోధనలను ప్రతి ఒక్కరూ పాటించి సమాజ హితానికి పాటుపడాలని కోరారు. ప్రపంచ మానవాళి పాపాలను కడగడానికి ఏసు ప్రభువు ఈ లోకానికి వచ్చారని , వారి మనస్సుకు శాంతి కలగాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో ఎంతో కొంత భాగాన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించాలని, అప్పుడే మన జీవితానికి సార్థకత ఏర్పడుతుందని సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు.

## గడప-గడపకు మన ప్రభుత్వం



**పెద్దకడబూరు,డిసెంబర్ 29,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కంబళదిన్నె గ్రామంలో శుక్రవారం రెండవరోజు గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంవైసిపి నాయకుల ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ కార్యక్రమానికి వైసిపి యువనేత ప్రదీప్‌రెడ్డి హాజరై ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరదీపికలను ఇంటింటికీ అందజేశారు.అలాగే గత నాలుగున్నరేళ్ళ వైసిపి పాలనలో ఒక్కో కుటుంబం లబ్దిపొందిన వివరాలను ప్రజలకు వివరించారు.రాజకీయాలకతీకతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్య మంత్రికే దక్కిందన్నారు.కావున రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి అం డగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ రాంమో హన్‌రెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి,ఎంపిడిఓ ప్రభాకర్, తహశిల్దార్ వీరేంద్రగౌడ్ వివిధ శాఖ అధికారులు,వైసిపి నాయకులు నరసప్ప, ఈరన్న,మారెన్న, భీమన్న,అంజినయ్య,అళ్ళయ్య తదితరులు చపాల్గొన్నారు.

## ఉరితాళ్ళు తగిలించుకొని కార్మీకులు నిరసన



**నందికొట్కూరు,డిసెంబర్ 29,ప్రభాతవార్త:** తమ న్యాయమైన సమస్యలను పరిష్కారించాలని రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్మీకులు మెడకు ఉరితాళ్ళు తగిలించికొని నిరసన తెలిపారు. శుక్రవారం నాలుగవ రోజు స్తానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో పురపాలక సంఘ కార్మికులు, ఇంజనీరింగ్ విభాగం ఔట్‌సోర్సింగ్ వారు ధర్నా చేశారు. ఈ సంధర్భంగా సిఐటియు నాయకులు, కార్మీకుల సంఘం నాయకులు మాట్లాడుతు సమాన పనికి సమానవేతనం రూ.26 వేలు, ఔట్ సోర్సింగ్ కార్మీకులను రెగ్యులర్ చేయాలని, అలాగే మిగిలిన సమస్యలను పరిష్కారించాలని ఎన్నో సార్లు శాంతియుతంగా వివిధ రూపాలలో సమ్మెలు, ధర్నాలు చేశామని, ప్రతిపక్ష నేతగా ఆనాడు వై.యస్.జగన్‌మోహాన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే మున్సిపల్ కార్మీకుల కోర్కెలు అన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారని అయితే అధికారం చేపట్టి 5ఏళ్ళు పూర్తి కావస్తున్న ఒక్క హామీని అమలు చేయలేదని వారు విమర్శించారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పంధించి వెంటనే తమ సమస్యలు పరిష్కారించాలని లేకుంటే సమ్మెను తీవ్ర తరం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.నాగేశ్వరరావు, ఆంజినేయులు, బెస్తరాజు, కార్మీకులు రాంబాబు, రామక్రిష్ణ,బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు అధికారంలోకి వస్తే మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం



**కొత్తపల్లి,డిసెంబర్29,ప్రభాతవార్త :** చంద్రబాబు అధికారం లోకి వస్తే మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చి సామా న్య కుటుంబాలకు భరోసా ఇస్తుంన్నాడని తెదేపా తెదేపా ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జయసూర్య అన్నా రు.శుక్రవారం నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానంద రెడ్డి,నందికొట్కూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి ఆదేశాల మేరకు కొత్తపల్లి మండలంలోని ఎదురుపాడు గ్రామంలో తెదేపా మాజీ మండల అధ్యక్షులు వై.చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష యృత్తు గ్యారెంటి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి చంద్రబాబునాయుడు గతంలో ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి,తెదేపా మెనీఫెస్టో మహాశక్తి,తల్లికివందనం,దీపం,ఉచిత బస్సు ప్రయాణం,అన్నదాత పథకం,బీసీలకు రక్షణ చట్టం,ఇంటింటీకీ మంచినీరు,ఐదేళ్ళలో పేదలకు ఆదాయం రెట్టింపు వంటి పథకాలను వివరించి వైసిపి వైపల్యాలతో సామాన్యులు ఎదుర్కొంటున్న ఇబ్బ oదులను వివరించారు..అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే రాబోవు ఎన్నికల్లో తెదేపాను గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు నారపురెడ్డి,మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, క్లస్టర్‌ఇంచార్జ్ లింగస్వామి గౌడు,బూత్ ఇంచార్జ్ నాగరాజు, తెదేపా నాయకులు లింగస్వామి,రమణారెడ్డి,వెంకటస్వామి,వెంకటేశ్వర్లు,నాగంపల్లి వెంకటేష్,పాలబాబు,కరువ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## 45 మంది ముస్లీం సోదరులను సన్మానించిన ఫరూక్

**నంద్యాల, డిశంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల మండలంలోని చాబోలిలో 45మంది ముస్లీంసోదరులను ఫరూక్ సన్మానించారు. శుక్రవారము నంద్యాల మండలం లోని చాబొలిలోని ముస్లీంలు ఉమ్రాయాత్రకు బయలుదేరు తుండగా గ్రామా ముస్లీంమైనార్టి నాయకులు ముల్లా ఇలి యాజ్,ముల్లా ఇబ్రహీం మలానా,ఖలందర్‌లు అద్వర్యంలో మార్కాజ్ మశీదులో ఏర్పానటు చేసిన కార్యక్రమానికి యంయండిఫరూక్ హాజరు అయి వారిక సన్మానించి యాత్రకుపంపారు.

## సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్య ధోరణి వీడాలి..!




**ఆలూరు,డిసెంబరు 29,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వీడాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి నారాయణస్వామి,ఏపి అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ తాలుక కార్యదర్శి జయశ్రీలు అన్నారు. శుక్రవారం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని 18వ రోజు సమ్మెలో భాగంగా జాతీయ రహదారిపై అంగన్‌వాడీలు ఒంటికాలుపై నిలబడి దండం పెడుతూ నిరసన తెలిపి రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పాదయాత్ర సందర్బంగా సిఎం జగన్ అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడుగుతున్నామే తప్ప ఎలాంటి గొంతెమ్మ కోరికలు కోరడం లేదన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26వేలు,ఉద్యోగ భద్రత,రిటైర్మెంట్ బెనిఫిట్,మినీ అంగన్‌వాడీలను మెయిన్ అంగన్‌వాడీలో మార్పు చేయాలని,వర్కర్లు,హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని,ప్రభుత్వం సరఫరా చేసే వైఎస్సార్ సంపూర్ణ పోషణలో ఉండే వస్తువులు నాణ్యమైనవి పంపించి లబ్దిదారులకు న్యాయం చేయాలన్నారు. టిఏ,డిఏ బిల్లులు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు షాకీర్,కృష్ణ,డివైఎఫ్ఐ నాయకులు మైనా,గోవర్ధన్,అంగన్‌వాడీ వర్కర్లు,హెల్పర్స్ యూనియన్ నాయకులు భారతి, బాలరంగమ్మ,లక్ష్మీ,సరస్వతి,సుజాత, ప్రభావతి,పుష్పావతి,వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్‌కు కనీస వేతనాలు ఇవ్వాలి



**దేవనకొండ,డిసెంబరు 29,ప్రభాతవార్త :** అంగన్ వాడీ వర్క ర్స్,హెల్పర్స్‌కు కనీస వేతనాలు ఇవ్వా లని అఖీలపక్ష పార్టీల నాయకులు వీరశేఖర్,నరసా రావు,సుధాకర్,రాజాసాహెబ్, జ్యోతిలు డిమాండ్ చేశారు. శుక్రవారం దేవనకొండ మండల కేంద్రంలో వెంకటేశ్వర స్వామి గుడి ఆవరణలో సిఐటియు ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలతో సమ్మెకు సంఘీభావంగా సిఐటియు మండల కార్యదర్శి అశోక్ అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సిపి ఎం,సిపిఐ,తెదేపా,కాంగ్రెస్, ఎమ్మార్పీఎస్,రైతు,వ్యవసాయ కార్మిక సంఘాలు అంగన్‌వాడీలు చేస్తున్న న్యాయమైన డిమాండ్లకు సంపూర్ణ సంఘీభావాన్ని మద్దతును ప్రకటించాయి. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్‌వాడీలకు కేవలం రూ.1000లు మాత్రమే వేతనాలు పెంచిందని,దేశంలోని మిగతా రాష్ట్రాల కంటే మా ప్రభుత్వం వచ్చిన తర్వాత అక్కచెల్లెమ్మలకు ఎక్కువ వేతనం ఇస్తామన్న జగన్‌మోహన్‌రెడ్డి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత మొండి చేయి చూపారన్నారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్న విద్యార్హతకు తగ్గట్లు ప్రమోషన్లు ఇవ్వాలని,ప్రభుత్వం యాప్‌ల పేరుతో అదేవిధంగా రాజకీయ వేధింపులు అంగన్‌వాడీలకు నిత్యకృత్యమయ్యాయని పేర్కొన్నారు. తెలంగాణ కంటే ఎక్కువ జీతం ఇస్తామని చెప్పిన వైసిపి ప్రభుత్వం కనీస వేతనం అమలు పరచి మాట నిలబెట్టుకోవాలన్నారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోతే సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు,వ్యవసాయ కార్మిక సంఘం,యువజన సంఘాల నాయకులు సూరి,యూసుఫ్,శ్రీనివాసులు,అంగన్‌వాడీ కార్యకర్తలు మాబు, వెంకటలక్ష్మి,ఎర్రమ్మ,మంజుల,సరోజ,జానకి,లక్ష్మీ,భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి




**గడివేముల, డిసెంబర్29, ప్రభాతవార్త;** గత 18 రోజుల నుంచి అంగన్‌వాడీ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నగిరి శ్రీనివాసులు, నంద్యాల జిల్లా కార్యదర్శి ఆవుల మునిస్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో గడివేములలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మెకు ఏపీటీఎఫ్ మద్దతు తెలిపింది. అనంతరం వారు మాట్లాడుతూ నిత్యవసర ధరలు ఆకాశనికి పెరిగిన సందర్భంలో అంగన్‌వాడీలకు కనీస వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్.బాలస్వామి, మానపాటి రవి, మారెన్న, నాయక్, పాపన్న, ఏపీటీఎఫ్ 25 మండలశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజేష్, పుల్లయ్య, బీటీఎఫ్ ఓబయ్య, అంగన్‌వాడీ నాయకురాలు వసంతలక్ష్మి, రాములమ్మ, రామచెన్నమ్మ, లలితమ్మ, లక్ష్మిదేవి, పుష్ప, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలు రిలేనిరహారదీక్షలు



**పగిడ్యాల, డిశంబరు 29, ప్రభాతవార్త :** అంగన్వాడీలు తమ సమస్యలను పరిష్కరించాలనీ 18రోజులుగా నిరవదిసమ్మె, వివిధరూపాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపట్టినా ప్రభుత్వం స్పందించకపోవడంతో అంగన్వాడి వర్కర్ స అండ్ హెల్ఫర్స్ యూనియన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రిలేనిరహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరెడ్డి మాట్లాడుతూ అంగనా వడి వర్కర్స అండ్ హెల్ఫర్స్ ఉద్యోగభద్రత కల్పించాలనీ నెలకు కనీసవేతనం రూ. 26,000లు ఇవ్వాలనీ, సు ప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలనీ,ప్రధానమైన డిమాండ స తో నిరవదిక సమ్మె చేస్తున్నఅంగన్వాడిలగురించి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోంవడం శోచనీయమన్నారు. మూడు దఫాలు చర్చలు జరిగినా అంగన్వాడీలకు ఏమాత్రం ప్రయోజనంలేనందున అంగన్వాడీలు రిలేనిరహారదీక్షలు చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల సమస్యలను పరిష్కరించవలసిన అవసరం ఎంతైనావుందనీ భాస్కరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అంగనా వడీ అవర్కర్స అండ్ హెల్ఫర్స యూనియన్ నాయకురాల్లు కుర్షిద్‌బీ, సాజిదాబేగం,రాములమ్మ, ప్రభావతమ్మ, పద్మావతి, నాగమణి,అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్ఫర్స్ పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం సరఫరా చేస్తే జైలుకు తరలిస్తాం ; సెబ్ సీఐ



**ఆదోనిటౌన్, డిసెంబర్29, ప్రభాతవార్త;** కర్ణాటక మద్యం సరఫరా చేసినా, కలిగి ఉన్నా అలాంటి వారిని జైలుకు పంపుతామని ఆదోని సెబ్ సీఐ హరిక్రిష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆదోని పట్టణంలోని అమరావతినగర్ వద్ద బోయ కుమార్ వద్ద నుంచి 3 బాక్సులు, బోయ కాసమ్మ వద్ద నుంచి ఒకటి కర్ణాటక మద్యం బాక్సులను కలిగి ఉండగా గుర్తించి అరెస్టు చేసినట్లు చెప్పారు. మొత్తం ప్రాపర్టీని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అక్రమంగా ఎవరైనా కర్ణాటక మద్యాన్ని అమ్మినా, నిల్వ ఉంచినా, సరఫరా చేసినా అలాంటివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎస్ఐలు శివప్రసాద్, డీటీఎఫ్ ఎస్ఐ స్వామినాథన్, సిబ్బంది ఉన్నారు.

## కుష్టువ్యాధి గ్రస్తులను గుర్తించండి

**దేవనకొండ,డిసెంబరు 29,ప్రభాతవార్త**

కుష్టువ్యాధి గ్రస్తులను గుర్తించాలని జిల్లా క్షయ మరియు లెప్రసి అధికారి డాక్టర్ భాస్కర్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం దేవనకొండలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించి పిహెచ్‌సి రికార్డులను పరిశీలించారు. అలాగే గ్రామంలోని బిసి కాలనీలో తిరిగి టిబి మరియు కుష్టువ్యాధి గూర్చి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కళ్యాణ్,డిపిఎంఓ రూపదాస్,సూపర్‌వైజర్స్ రంగస్వామి,శ్రీధర్,ఆశాలు పాల్గొన్నారు.



## వైద్యసిబ్బంది పనితీరు మెరుగు పరుచుకోవాలి



**జూపాడుబంగ్లా, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** వైద్యసిబ్బంది పనితీరును మెరుగు పరుచు కోవాలని వైద్య ఆరోగ్యశాఖ టాస్క్‌ఫోర్సు బ ృందం సభ్యులు డాక్టర్ సునీత హెచ్చరించా రు. జూపాడుబంగ్లా మండలం తాటిపాడు గ్రా మంలోని హెల్త్‌వెల్‌నెస్ సెంటర్‌ను శుక్రవారం వైద్యఆరోగ్యశాఖ టాస్క్‌ఫోర్సు బ ృందం తనిఖీ చేసింది. ఈ సందర్భంగా వారు క్షేత్రస్థాయిలో ఏఎన్‌ఎంల పనితీరుపై ఆరాతీశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించిన బ ృందం సిబ్బంది పనితీరుపై అసంత ృప్తి వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక పిహెచ్‌సిలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో డాక్టర్ సునీత మాట్లాడుతూ ఆరోగ్య కార్యర్తలు, ఎంఎల్‌హెచ్‌పిలు ఆయా సచివాలయాల పరిధిలో గర్భిణీలు, శిశువుల వైద్యపరీక్షల వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు నిర్వహించిన ఫలితాలను అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. శిశువులు, చంటి పిల్లలకు సంబందించిన టీకా నిర్వహణ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలనా న్నరు. రికార్డులలో నమోదు చేసిన గర్భిణులు, శిశువుల వైద్యపరీక్షల వివరాలు, ఆన్‌లైన్లో అప్‌లోడు చేసిన వివరాలు కరెక్టుగా ఉండాలన్నారు. ఎంహెచ్‌పిలు, ఆరోగ్యకార్యకర్తలు పనితీరు మెరుగు పరుచుకోకపోతే మోమోలు జారీ చేయడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్సు బ ృందం సభ్యులు డిపిహెచ్‌ఎన్ఓ స్వరూపరాణి, ఎంపిఎచ్‌ఈఓ శివరామయ్య, ఎస్ఓ సుజాత, ఎంఐఎస్ శివకుమార్, సిహెచ్‌ఓ వహబ్, హెల్త్‌సూర్‌వైజర్లు రాముడు, విజయ లక్ష్మమ్మ, స్టాప్‌నర్సు సరిత, ఫార్మసిస్టు వెంకటేశ్వర్లు, ఎంఎల్ఎచ్‌పిలు, ఆరోగ్యకార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకే ఆడుదాం ఆంధ్రా-పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**వెల్దుర్తి,డిసెంబర్29,ప్రభాతవార్త :** క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకే జగనన్న వైకాపా ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తి బాలుర ఉన్నతపాఠశాలలో నిర్వహిసు ్తన్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి శుక్రవారం ఆమె మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డితో కలిసి హాజరయ్యారు.ఎమ్మెల్యేకు పాఠశాల హెచ్‌ఎం,ఉపాధ్యాయులు పూలబొకేతోవిద్యార్థులు పూలతో స్వాగతం పలికారు.ఎమ్మెల్యే క్రీడాకారుల గౌరవవందనంను స్వీకరించారు.అనంతరం ఆమె క్రీడామైదానంలో క్రికెట్,బ్యాట్మింటన్‌ను ఆడారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ క్రీడాపోటీలను నిర్వహిస్తుందన్నారు.ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం జరుగుతున్న సమయంలో అంగన్‌వాడీల సంఘం నాయకులు చాందినీ,ఈదమ్మలు,అంగన్‌వాడీ వర్కర్లు,హెల్పర్లు ఎమ్మెల్యే శ్రీదేవికి వారి న్యాయమైన డిమాండ్లను సిఎం దృషి ్టకి తీసుకువెళ్లాలని కోరారు.ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ మీ సమస్యలను సిఎంకు వివరిస్తామన్నారు.ఈ కార ్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరెడ్డి,మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,బ్రహ్మగుండం చైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,సర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్,గ్రామపంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు,వైకాపా నాయకులు వెంకటనాయుడు,జి.యస్.ఆరిఫ్,అనిల్‌రెడ్డి,ఎంపిటిసి రాజు,దేవరాజు,డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల సారధి జగనన్న.....



**కౌతాళంరూరల్, డిసెంబర్29, ప్రభాతవార్త;** సంక్షేమ పథకాల సారథి జగనన్న అని, గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారమవుతున్నాయని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి సతీమణి జయమ్మ, కుమార్తె ప్రియాంకమ్మ అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి, విద్య, వైద్యం అందించడమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లక్ష్యమని చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం కౌతాళంలోని సచివాలయం-3 పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళలతో కలిసి వారు గడప గడపకు తిరిగారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, నవరత్నాల పథకాల ద్వారా ఏయే కుటుంబానికి ఏ మేరకు లబ్ధి పొందారో వివరిస్తూ ముందుకు సాగారు. అవ్వ, తాత, అన్న అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ సమస్యలను వారి దృష్టికి తీసుకొచ్చారు. ప్రజల కష్టాలు, సాధకబాధకాలను వింటూ ఆయా సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని భరోసానిచ్చారు. నవరత్నాల్లో ప్రతి కుటుంబాన్ని ఆదుకోవడం జరుగుతుందన్నారు. అక్కా చెల్లెమ్మలకు ఆసరా, సున్నా వడ్డీ, చేయూత, జగనన్న చేయూత, అమ్మ ఒడి, విద్యాదీవెన, ఆరోగ్యశ్రీ, ఫాస్టర్‌లకు, నాయిబ్రాహ్మణులకు, పూజారులకు అండగా నిలుస్తోందన్నారు. 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో జగనన్నను గెలిపించుకుందాం, మరిన్ని సంక్షేమ పథకాలను పొందుదామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సంగమేశ్వరం చేరిన అయోధ్య రామయ్య అక్షింతలు



**కొత్తపల్లి,డిసెంబర్29,ప్రభాతవార్త :**

అయోధ్య రామయ్య అక్షింతలు శుక్రవారం సంగమేశ్వరం క్షేత్రానికి చేరాయి.సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు హనుమంతురెడ్డి,ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మకు అక్షింతలు అందజేశారు.దేశంలో ప్రతి హిందూ కుటుంబానికి అయోధ్యలోని బాలరాముని పూజలో ఉపయోగించిన అక్షింతలు అందించాలనే ఉద్ధేశమే లక్ష్యమని ఆయన తెలిపారు.

## హెబ్బటంలో బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ

**హొళగుంద,డిసెంబరు 29,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలో టిడిపి యువ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి ఆద్వర్యంలో బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించినట్లు యూనిట్ ఇంచార్జ్ సవరప్ప,బూత్ ఇంచార్జ్ మల్లికార్జున,గోపాల్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించినట్లు తెలిపారు. తెదేపా అధికారంలోకి వస్తే ప్రజలకు అందించే పథకాల గురించి తెలిపి, రిజిస్ట్రేషన్ నమోదు చేసి కరపత్రాలను అందచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్షావలి, నాగవ్వ, తెదేపా నాయకులు, పాల్గొన్నారు.

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**APEWIDC, NANDAYAL DIVISION**

**"e-procurement tender notice"**

Short Tenders are invited on eprocurement platform **Tender Notice NIT No. 88 to 110/EE/APEWIDC/ NDL/ 2023-24, Dt. 29.12.2023 (1st to 4th Call)** in various places in Nandayal District

NIT No. 88 to 110 downloading commencement on 03.01.2024 and closing date may be viewed in e-Procurement.gov.in

For further details can be viewed at https://tender.apeprocurement.gov.in or contact Cell: 8008622291

**SD//. M.BALA JOJAPPA**
**EXECUTIVE ENGINEER.**
**APEWIDC, NANDAYAL.**

## ఎత్తిపోతల పథకం నిర్మాణంతో పొలాలకు సాగునీరు

- ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి



**52-బసాపురం(మంత్రాలయం),డిసెంబర్ 29,ప్రభాతవార్త:** మండల పరిధిలోని 52-బసాపురం గ్రామంవద్ద నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకంతో రైతుల పొలాలకు సాగునీరు అందిస్తామని ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు.శుక్రవారం ఎత్తిపోతల పథకాం నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ సుమారు రూ.20 కోట్లతో నిర్మిస్తున్న ఈ ఎత్తిపోతల పతకాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. కాబట్టి ఈ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.వీరివెంట వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి,డిఈనాగార్జునరావు,ఏఈ సుమన్, ప్రాజెక్ట్ మేనేజర్ జోహార్,సైట్ ఇంజనీర్ విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## క్రైమ్ రేటు తగ్గుముఖం




### - అసాంఘీక కార్యకలాపాలకు చెక్ - జిల్లా ఎస్పీ

**నంద్యాల క్రైం, డిసెంబరు 29, ప్రభాతవార్త:** 2022తో పోలిస్తే 2023కు క్రైమ్‌రేటు తగ్గుముఖం పట్టిందని అందరి సమష్టికృషితోనే అసాంఘీక కార్యకలాపాలకు చెక్‌పెట్టడం జరిగిందని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అన్నారు.పోలిసింగ్ విన్నూతమైన మార్పులు తీసుకురావడం వల్లనే ఇది సాధ్యమయిందని మరింత ద్విగుని కృత ఉత్సాహంతో 2024లో మరింత మెరిగైన పోలిసింగ్‌తో ప్రజలకు ఉత్తతమైన సేవలు అందిస్తామని, నేరాలు నియంత్రించడంలో పోలీసులు సఫలీకృతమయ్యారని తెలిపారు.

**గణనీయంగా నేరాలు తగ్గుదల:** విజిబుల్ పోలిసింగ్ అసాంఘీక శక్తులపై నిఘా పెట్టడం జరిగిందన్నారు. మహిళా పోలీసుల సమర్థవంతమైన నిర్వహణ, పిడియాక్టు ప్రయోగం, నాటుసారాపై ఉక్కుపాదం మోపడం జరిగిందన్నారు. కనె వ్వన్స్‌పై పోకస్ పెట్టామన్నారు. గంజాయిపైన నేరాల కట్టడి తగ్గుముకం పట్టాయన్నారు. బాధితుల పోగొ ట్టుకున్న ఫోన్లను రికవరీచేసి మొబైల్ రికవరీ మేళాలో అందించామన్నారు. గ్రామాలు, పట్టణాల్లో నేర నివారణకు సమస్యాత్మమైన ఫ్యాక్షన్ గ్రామాలపై గట్టి నిఘాను ఏర్పా టు చేయడం జరిగిందన్నారు. మట్కా, క్రికెట్ బెట్టింగ్ గ్యాంబిలింగ్ లో పెద్ద ఎత్తున అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు.

**నేరాల గణాంకాలు:** శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ జి వెంకటరాముడుతో కలిసి నేరాలకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. జిల్లా సబ్‌డివిజన్ పరిధిలో 2022లో మర్డర్ ఫర్‌గేయిన్‌లో జీరో. 2023లో 2 మొత్తం కలిపి 50 శాతం రాబరి, 2022లో 17, 2023లో 1, కలిపి 94 శాతం, డెప్త్ దొంగతనాలు 2022లో 296, 2023లో 215 మొత్తం వెరసి 17 శాతం. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు 2022లో 146, 2023లో 121 మొత్తం 17 శాతం, అటెంప్ట్ మర్డర్ 79, 2023లో 37 వెరసి క్రైమ్ చేరుకుందని తెలిపారు. రోడ్డు యాక్సిడెంట్లు 360 2022తో పోలిస్తే 2023కు 239, 24 శాతం, ఫోక్సోగ్రేవ్, 30, నాన్‌గ్రేవ్ 37, గ్రేవెన్స్ 78, 2022కు గాను 2023కు 16, 31, 72గా ఉంది వెరసి 11 శాతం నేరాలు తగ్గాయని తెలిపారు.

అలాగే జిల్లా పరిధిలోని పట్టణం, ప్రాంతాలలో రౌడీషిట్లను పిడియాక్టు కింద సెంటర్ జైలుకు పంపడం జరిగిందని తెలిపారు. రోడ్లపై నడిచే ప్రయాణికులు ప్రాణాలు ముఖ్యమన్నారు. ర్యాష్‌డ్రైవింగ్‌చేసి నిండైన ప్రాణాలను బలిగొంటున్నారని అవేదన వ్యక్తం చేశారు. ప్రయాణించే ప్రయాణంలో ప్రతి అడుగు ప్రమాదానికి పొంచేవిధంగా ఉందని తెలిపారు. అనునిత్యం పోలీస్ వారి హెచ్చరికలను అనుసరిస్తు ప్రయాణాలు చేయాలని తెలిపారు.ఈసమావేశంలో నంద్యాల డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, దిశ డిఎస్పీ రామంజీనాయక్, ఆళ్లగడ్డ డిఎస్పీ వెంకటరామయ్య, డోన్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఆత్మకూరు డిఎస్పీ శ్రీనివాసరావు, డిసిఆర్‌బి సిఐ జయరాముడులు పాల్గొన్నారు.

## బిజేపి టౌన్ అధ్యక్షులుగా కశెట్టి చంద్రశేఖరు



**నంద్యాల, డిశంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల పట్టణ బిజేపి అధ్యక్షులు పట్టణానికి చెందిన అర్యవేశ్యుడు కశెట్టి చంద్రశేఖరును నియమిస్తు జిల్లా అధ్యక్షురాలు బైరెడ్డి శబరి నిర్ణయము తీసుకుని అతనికి నియమాపక పత్రము శుక్రవారము అందించారు.స్థానిక బిజేపి కార్యాలయంలో అసెంబ్లీ అభ్యర్థి అబిరుచి మదు సమక్షంలో అతనికి నియమాపకపత్రము అందించారు. ఈసందర్భముగాఅర్యవైశ్య మహిళలు బిజేపి తీర్థముపుచ్చుకున్నారు. ఇందులో నూనెపల్లె అర్యవైశ్య సంఘం అధ్యక్షురాలు జక్కా రాజేశ్వరి, కాల్వ పద్మావతి, నిచ్చెన సుధా, పార్టి తీర్థము పుచ్చుకున్నారు. ఈసందర్బముగా వారు మాట్లాడుతు నంద్యాలలో పార్టి అబివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు.

## చిట్యాలలో విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంబోత్సవం



**క్రిష్ణగిరి, డిసెంబర్29, ప్రభాతవార్త :** మండల పరిదిలోని చిట్యాల గ్రామంలో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను శుక్ర వారం రోజు పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి,మండల యం.పి.పి కంగాటి వెంకటరామిరెడ్డి,జెడ్.పి.టి.సి కె.యి సుభాషిణితో కలిసి ప్రారంబోత్సవం చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇక్కడ విద్యుత్ సమస్య ఉందని రైతులు తెలియజేయడంతో వారి కోసం 3.5 కోట్ల రూపాయల వ్యయంతో నూతన సబ్‌స్టేషన్‌ను నిర్మించినట్లు తెలిపారు.మా ప్రభుత్వం అదికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల కోసం అనేక పథకాలు ప్రవేశ పెట్టామన్నారు.రైతు భరోసా,రైతులకు ఉచితంగా పంటలభీమా,సున్నావడ్డీతో బ్యాంకు రుణాలు అందిస్తున్నామన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా రైతుభరోసా కేంద్రాలు కట్టించామన్నారు.దీని ద్వార రైతులకు సూచనలు,సలహాలు,విత్తనాలు పండించిన ధాన్యంను మార్కెట్ చేసుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కోయస్.ఇ ఉమాపతి,డి.ఇ రమణారావ్,ఏ.ఇ మద్దిలేటి,గ్రామ వైసీపీ నాయకులు కోయిలకొండ సోసైటి ఛైర్మన్ సుధాకర్‌రెడ్డి,తులసీనాథ్‌గౌడు,లక్కసాగరం రాముడు,క్రిష్ణగిరి సోసైటీ ఛైర్మన్ కంభాలపాడు బ్రహ్మానందరెడ్డి,మండల వైసీపీ మండల కన్వీనర్ ఆర్.బి వెంకటరాముడు,పత్తికొండ మార్కెట్‌యార్డు ఛైర్మన్ కటారుకొండ మాధవరావు,కోయిలకొండ గోవిందరాజులు,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సమయం... సమర్థవంతంగా పని చేయండి

### పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం : ఎస్పీ కృష్ణకాంత్



**కర్నూలు, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** ఎన్నికలు రానున్న సమయం కావడంతో ప్రతి ఒక్కరు సమర్థవంతంగా పని చేయాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎస్పీ.సమస్యాత్మక గ్రామాల పై గట్టి నిఘా ఉంచాలన్నారు. ట్రబుల్ మాంగర్స్, రౌడీషటర్ల కదలికల పై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టమన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ మాట్లాడుతూ... కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుండి మద్యం అక్రమ రవాణా జరగకుండా బార్డర్ చెక్ పోస్టులలో గట్టి నిఘా ఉంచాలి. రాబోయే ఎన్నికలే లక్ష్యం గా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం కోసం అందరూ గట్టి గా పని చేయాలి. ప్రజా శాంతికి భంగం కలిగించే వారి పై కఠినంగా వ్యవహరించాలి. నేర నివారణకు చర్యలు తీసుకోవాలి. లైసెన్సులు కలిగిన ఆయుధాలను డిపాజిట్ చేయించాలి. రౌడీ షీటర్స్ ల యొక్క పూర్తి వివరాలు వారి కదలికల పై పూర్తి సమాచారం కలిగి ఉండాలి. ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలి. ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలోని గ్రామాల రూట్ మ్యాప్ ను , ఏమైనా సమస్యలుంటే ముందస్తు సమాచారం సేకరిస్తుండాలి. ట్రబుల్ మాంగర్స్ ను ముందుస్తుగా గుర్తించి బైండోవర్ చేయాలి. నాటు సారా తయారి, విక్రయ దారుల పై దాడులు నిర్వహించాలి. గ్రేవ్ కేసుల పై ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తులు చేపట్టాలి. డిఎస్పీలు ప్రతి రోజులు బైండోవర్, కేసులు, కేడీలు, సస్పెక్టుల సమాచారం తెలుసుకోవాలి. ప్రతి గ్రామాలలోని పోలీంగ్ బూత్ ల వివరాలు, పోలీంగ్ బూత్ లోకేషన్, పరిసరాలు, రూట్ మ్యాప్ గురించి పోలీసులు ఇతర శాఖల సమన్వయంతో పూర్తిగా తెలుసుకొని పని చేయాలన్నారు. గ్రామాల ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకోని సమస్యల గురించి ముందుస్తు సమాచారాన్ని సేకరిస్తుండాలి. ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే పై అధికారులకు తెలియజేయాలి. ఏలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు నేర నివారణ చర్యలు తీసుకోవాలి. బైండో వర్, ఐడి కేసుల వివరాలను ప్రతి రోజు స్పెషల్ బ్రాంచ్ ఎలక్షన్ సెల్ కు పంపిచాలని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ నేర సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ టి. సర్కార్ , లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు నాగభూషణం, విజయ శేఖర్, సుధాకర్ రెడ్డి, శివ నారాయణ స్వామి, పి. శ్రీనివాస రెడ్డి, సీత రామయ్య, ఇలియాజ్ భాషా మరియు సిఐలు , ఎస్సైలు పాల్గొన్నారు.

## భూమి హాక్కు పట్టాలను పంపిణి చేసిన ఎమ్మెల్యే ఆర్థర్



**నందికొట్కూరు,డిసెంబర్ 29,ప్రభాతవార్త:** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గత 20-30సంవత్సరాల నుండి ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటు జీవనం చేస్తున్న 129 మంది భూమిలేని నిరుపేద లబ్దిదారులకు అసైన్మెంట్ కమిటీ ద్వారా ప్రభుత్వ భూమిని మంజూరు అయింది. అందులో భాగంగా శుక్రవారం స్తానిక కార్యాలయంలో శాతనకోట మజరా గ్రామమైన జంగంపాడుకు చెందిన ఏడు మంది లబ్దిదారులకు నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ పంపిణి చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికి జీవనోపాధి చూపడం జరుగుతుందని ఎన్నో ఏళ్ళుగా పెండింగ్‌లో ఉన్న భూహాక్కు పట్టాలను లబ్దిదారులకు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. త్వరలో మిగిలిన వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ రాజశేఖ ర్‌బాబు,డిప్యూటి తహాసిల్దార్ సత్యనారాయణ, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ గంగిరెడ్డి రమాదేవి, వి.ఆర్.ఓ.లు రషీద్, శ్రీనివాసులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## పని చేసిన కాలానికి వేతనాలు ఇవ్వకపోవడం వైసీపీ పాలనలోనే సాధ్యం : మాజీ ఎమ్మెల్యే భూమా



**నంద్యాల టెక్కె, డిసెంబరు 29, ప్రభాతవార్త:** అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లకు పనిచేసిన కాలానికి వేతనాలు ఇవ్వకపోవడం ఒక్క వైసీపీ పాలనలో సాధ్యమైందని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఎద్దేవా చేశారు.గోస్పాడు మండలం తహశీల్దారు కార్యాలయం ఎదుట అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు చేపట్టిన దీక్షలకు మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి సంఘీభావం ప్రకటించి మద్దతు తెలిపారు. ఈసందర్భంగా భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ గత 18రోజులుగా అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు సమ్మెలో పాల్గొంటున్నప్పటికి ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్య ధోరణితో ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనం, ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి హామీలు అమలు చేయకుండా మాటలు చెబుతూ ప్రగల్భాలు పలుకుతూ కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ కార్యక్రమాలన్నింటిని ప్రజల్లోకి తీసుకెళ్లే అంగన్వాడీ వర్కర్ల పట్ల నిర్లక్ష్యం వహించడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులు, ప్రజలు వైసీపీ పాలనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. అంగన్వాడీ వర్కర్లకు టీడీపీ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో గోస్పాడు మండల టీడీపీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, బాలీశ్వరరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, పెద్ద హుసేన్‌సాతోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జేవీడీ కింద జిల్లాలో తల్లుల ఖాతాల్లో రూ.21.36కోట్లు జమ



**నంద్యాల, డిసెంబరు 29, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పరిధిలో జగనన్న విద్యా దీవెన (జేవీడీ) కింద తల్లుల ఖాతాల్లో రూ.21.36కోట్లు జమ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ తెలిపారు. 2022-23 విద్యాసంవత్సరంలో భాగంగా జులై 23 నుండి సెప్టెంబరు 23 వరకు 4వవిడత ఫీజు రీఎంబర్స్‌మెంట్‌ను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం బీమవరంలో నిర్వహించిన బహిరంగ సభలో బటన్ నొక్కి నేరుగా తల్లుల ఖాతాల్లో జమ చేశారు. ప్రత్యక్ష కార్యక్రమంను జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్‌తో పాటు ఉమ్మడి జిల్లా జడ్పీ ఛైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఏపీఎస్పీడీఎసీఎల్ డైరెక్టర్ శశికళారెడ్డి, దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృత్‌రాజ్, బీసీ సంక్షేమ అధికారి లక్ష్మీదేవి, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో 2022-23 విద్యా సంవత్సరానికిగాను 30199 మంది విద్యార్థులకు గాను 27504మంది తల్లుల ఖాతాలో రూ.21.36కోట్లు జమ చేశామని తెలిపారు. జడ్పీ ఛైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేదరికం కారణంగా విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జగనన్న విద్యాదీవెన పథకం ప్రవేశపెట్టారన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థుల తల్లులకు చెక్కులను అందజేశారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు - సిఐ ప్రకాష్‌కుమార్



**నందికొట్కూరు,డిసెంబర్ 29,ప్రభాతవార్త:** నూతన సంవత్సర వేడుకల సంధర్భంగా పట్టణంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని పట్టణ సి.ఐ.ప్రకాష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతు నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో రాగద్వేషాలకు అతీతంగా జరుపుకోవాలని, బహిరంగ ప్రదేశాల్లో ఎలాంటి కార్యక్రమాలకు అనుమతి లేదన్నారు. వేడుకలు సంధర్భంగా మద్యం మత్తులో వాహనాలు నడిపి పట్టుబడితే వాహనాన్ని సీజ్ చేయడమే కాక జరిమానా విధించడం జరుగుతుందని, మద్యం సేవించి వాహనం నడపడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వాటిని నివారించేందుకు కఠినమైన చర్యలు తప్పవని, బైక్ రేసింగ్ చేసే వారిపై ప్రత్యేక నిఘా పెట్టామని,స్పెషల్ డ్రైవ్‌లో బ్రీథ్ ఎనలైజర్లకు పట్టుబడి మరలా అదే నేరానికి పాల్పడిన వ్యక్తులను మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి రిమాండ్‌కు పంపడం జరుగుతుందని సి.ఐ. తెలిపారు. నూతన సంవత్సరం వేడుకల సంధర్భంగా సాంస్కృతికంగా కించపరిచేలా అశ్లీల నత్యాలు, డిజేలు పెట్టడం లాంటి కార్యక్రమాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఎవరికి ఇబ్బందులు కలుగకుండా చట్టాన్ని అతిక్రమించకుండా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని సి.ఐ.సూచించారు.

## వైకాపా ప్రభుత్వానికి గుడ్‌బై చెబుదాం..!



**ఆస్పరి,డిసెంబరు 29,ప్రభాతవార్త :** అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించకుండ నిర్లక్ష్యం చేస్తున్న సైకో పాలనకు గుడ్‌బై చెపుదామని రాష్ట్ర ఫుడ్ కమీషన్ మాజీ డైరెక్టర్ గుడిసె కృష్ణమ్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలో ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో 18వ రోజు నిరవధిక సమ్మె నాయకురాలు ప్రమీళ,జ్యోతిల అధ్యక్షతన జరిగింది. ఈ నిరవధిక సమ్మెకు రాష్ట్ర ఫుడ్ కమీషన్ మాజీ డైరెక్టర్ గుడిసె కృష్ణమ్మ మద్దతు తెలిపారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీలు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించలేని సిఎం జగన్ రాష్ట్రానికి అవసరం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలిచి అంగన్‌వాడీలను తీవ్రనిరాశకు గురి చేసిందన్నారు. రాష్ట్రంలో ఉండే అంగన్‌వాడీలు అంతా కూడా న్యాయం జరుగుతుందని ఎదురు చూశారు కానీ మంత్రులు అంగన్‌వాడీ సంఘాలను మభ్యపెట్టడం జరిగిందన్నారు. 2024ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్‌వాడీ టీచర్లకు,ఆయాలకు న్యాయం చేస్తామన్నారు. రాష్ట్రంలో ఉన్న అంగన్‌వాడీలకు తెలంగాణ ప్రభుత్వం కన్నా అదనంగా రూ.1000లు ఇస్తామని జగన్ మాట తప్పారన్నారు. అనంతరం సిఐటియు మండల గౌరవ అధ్యక్షులు బాలకృష్ణ,ఏఐటియుసి మండల కార్యదర్శి కృష్ణమూర్తిలు మాట్లాడుతూ సమానపనికి సమాన వేతనం రూ.26వేలు ఇవ్వాలని,గ్రాడ్యువిటీ అమలు చేయాలని,మినీ సెంటర్ మెయిన్ సెంటర్‌గా మార్చాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలు ఇవ్వాలని,పెండింగ్‌లో ఉన్న టిఏ,డిఏలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి ఏఐటియుసి మండల గౌరవ అధ్యక్షులు హనుమంతు, రైతుసంఘం నాయకులు రంగస్వామి,సిపిఐ నాయకులు అంజినయ్య, బ్రహ్మయ్య,ఉరుకుందప్ప, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రవి,మురళీ,అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాలు విశ్వకుమా రి,చాయాదేవి, రసూల్‌బేగం ,లత,శ్రీదేవి,సరోజమ్మ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## జగన్ పాలనలో రాష్ట్రాభివృద్ధి శూన్యం -మాజీ ఎమ్మెల్యే బుడ్డా



**బండిఆత్మకూరు, డిసెంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన నాలుగున్న సంవత్సరాలోల రాష్ట్ర అభివృద్ధి శూన్యమని శ్రీశైలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పార్నపల్లె గ్రామంలో రెండవ రోజు బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మీనిమేనిఫెస్టో పథకాలపై గడప గడపకు తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా బుడ్డా మాట్లాడుతూ విభజనతో సర్వం కోల్పోయిన రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో దేశంలో అన్ని రాష్ట్రాలకు దీటుగా అభివృద్ధిలో ముందు తీసుకువెళ్లె నాయకుడు చంద్రబాబునాయుడు అన్నారు. సైకో జగన్ రాష్ట్రాన్ని అదోగతి పాలుచేశారని అభివృద్ధి ఎక్కడా కనిపించలేదని బిహార్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మారిందన్నారు. ప్రజలకు వైసీపీపై వ్యతిరేకత ఉందని వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తుందన్నారు. టిడిపి మేనిఫెస్టోలో మహిళలకు, యువతకు, నిరుదోగ్యులకు ఉద్యోగ కల్పన ఉన్నాయన్నారు. సైకో పాలన ప్రజావేదిక కూల్చివేతతో ప్రారంభమయిందని వ్యవస్థలను అన్నింటిని నాశనం చేశారని ఏద్దేవా చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు నందిపాటి నరసింహారెడ్డి, తెలుగుయువత అధ్యక్షులు బొల్లవరం మల్లేశ్వర్‌రెడ్డి, పార్నపల్లె టిడిపి నాయకులు బుల్లెట్ రాఘవరెడ్డి, మురళీధర్‌రెడ్డి, సర్పంచులు యలగల రామచంద్రుడు, పెద్దినేని పెద్దన్న, వెంగల్‌రెడ్డిపేట శ్రీనివాసులు, హేమసుందర్‌రెడ్డి, జాకీర్‌ఖాన్, నాగేశ్వర్‌రెడ్డి, డిష్ రామలింగం, జనసేన నాయకులు, సురేష్ చాంద్‌బాష, భార్గవ్, వెంకటేష్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.


## 250 మంది వైసీపీలో చేరిక

-అభివృద్ధి సంక్షేమానికి అకర్శితులై వైసీపీలో చేరాం



**నంద్యాల క్రైం, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన 250 మంది టిడిపిని వీడి శుక్రవారం ఎమ్మెల్యే సక్షమంలో వైసీపీ కండువా కప్పుకున్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంలోనే భవిష్యత్తు ఉందని ప్రధానం యువతకు న్యాయం జరుగుతుందని భావించిన నంద్యాల పట్టణ వైయస్‌ఆర్ నగర్, నందమూరినగర్ ప్రాంతంలో ఎస్టీ సామాజికవర్గానికిచెందిన యువత జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధికి సంక్షేమానికి అకర్శితులై అలాగే టిడిపి నాయకుల నిర్లక్ష్యానికి గురికాబడ్డవారు కేవలం జగనన్న శిల్పా కుటుంబంతోనే న్యాయం జరుగుతుందన్నారు. వైసీపీలో సంతోషంగా ఉందని తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నందమూరినగర్, వైయస్‌ఆర్ నగర్ ప్రాంతానికి చెందిన నాగరాజునాయక్, దీపక్ నాయక్ వారి కుటుంబ సభ్యులు, మిత్రులు, అభిమానులు పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. వీరంతా గతంలో టిడిపిలో ఉంటూ పార్టీకి పనిచేశారని అయితే వీరిని టిడిపి విస్మరించడంతో విసుగుచెంది పార్టీని వీడడం జరిగిందన్నారు. శనివారం నంద్యాల్లో నిర్వహిస్తున్న సామాజిక సాధికార బస్సుయాత్ర విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు జయప్రకాష్‌రెడ్డి, 38 వార్డు ఇంచార్జీ టివి రమణ, అప్కోడైరెక్టరు సుబ్బరాయుడు, కౌన్సిలర్ మేస చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## "హిందూ సాంప్రాదాయం మహోన్నతమైనది .."



**కొలిమిగుండ్ల, డిసెంబరు 29, ప్రభాతవార్త :** హిందూ సాంప్రదాయం ఎంతో మహోన్నతమైనదని నెరవాడ ఆధ్యాత్మిక కేంద్రం పీఠాధిపతి పాండురంగనాథ భారతి స్వామి, రుక్మిణీ మాతాజీ పెర్కొన్నారు. శుక్రవారం టిటిడి వారి సమరసత పౌండేషన్ ఆధ్వర్యంలో హిందూ ధర్మ సమ్మేళన కార్యన్రకమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొలిమిగుండ్ల పట్టణంలోని ప్రధాన వీధుల్లో నగన సంకీర్తన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందిన భక్తులు కోలాటం ప్రదర్శన, ఆధ్యాత్మిక గీతాలు ఆలపించడం, భజనలు తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం సాయిసదన్ ఆడిటోరియంలో ప్రముఖ పీఠాధిపతులు, ఆధ్యాత్మిక వక్తల ప్రసంగాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. హిందూత్వం యొక్క ప్రాముఖ్యత, గొప్పతనం, హిందువుగా జన్మించిన ఒదుకు కలిగే మహాత్యాన్ని స్వామీజీలు భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సమరసత జిల్లా ధర్మప్రచారక్ దాసరి శ్రీనివాసులు, మనోహర్, మాదవరెడి ఒడ, పలువురు సమరసత కమిటీ సభ్యులు, వివిద గ్రామాలకు చెందిన భజన బృందాలు, భక్తులు పాల్గొన్నారు.

## తరచుగా క్రీడలు అడడం వల్ల పిల్లలు చదువులో చురుగ్గా రాణిస్తారు



**కర్నూలు విద్య, డిసెంబరు 29, ప్రభాతవార్త:** తరచుగా క్రీడలు అడడం వల్ల విద్యార్థులు చదువులో చురుగ్గా రాణిస్తారని స్పెషల్ పోలీస్ డిఎస్పీ ఎస్ మహాబూబ్ బాష అన్నారు. మీ పిల్లలని ఆటలకు దూరంగా ఉంచడమంటే వారిని అందమైన బాల్యం నుంచి దూరంగా ఉంచడమేనని ఆయన పేర్కొన్నారు. స్కూల్ ఏజిఎం అదేశాల మేరకు గత మూడు రోజులుగా జరుగుతున్న నారాయణ ప్రిమియర్‌లీగ్ పోటీలు శుక్రవారం స్థానిక ఎలుకురు బంగ్లా నారాయణ పాఠశాల అవరణలో స్కూల్ విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ముందుగా అతిథులుగా హాజరయిన స్పెషల్ డిఎస్పీ దంపతులు మహాబూబ్ బాషా, రెహానా క్రీడా జెండాను ఎగురవేసి జ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభించారు. సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న ఈరోజుల్లో మార్పులు చోటుచేసుకున్న తరుణంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆటల వల్ల కలిగే ప్రయోజనాలను గుర్తించి వారిని ఆ దిశగా ప్రోత్సహించడం ఎంతో ముఖ్యమన్నారు. తరచుగా పిల్లలు క్రీడలు అడడం వల్ల పిల్లలు చదువులోను చురుకుగా రాణిస్తారని, వీరికి నైపుణ్య సామార్థ్యాలు, టీమ్ విజయానికి అవసరమయ్యే లక్షణాలు పెంపొందించుకుంటారన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ అన్వర్‌బాష, దుర్గాలక్ష్మీ, కొండల్‌రావు, భాగ్యలక్ష్మీ, శ్రీలక్ష్మీ, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## పట్టణ సమస్యలు సబ్ కలెక్టర్‌కు వివరించాం

:- కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ ఎంఎండి నూర్



**ఆదోని రూరల్,డిసెంబరు 29,ప్రభాతవార్త :** ఆదోని పట్టణ సమస్యలు మరియు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మకు వివరించినట్లు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ ఎంఎండి నూర్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ దేవిశెట్టి ప్రకాష్‌లు తెలిపారు. శుక్రవారం నూతనంగా నియమింపబడ్డ సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మను కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా ఆదోని డివిజన్‌లో ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వారికి నష్ట పరిహారం అందించాలని కోరారు. అలాగే ఆదోని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మను శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి బి తాయన్న తదితరులున్నారు.